

విజిలెన్స్ తనిఖీలు

చిత్తూరు కలెక్టరేట్ : విజయపురం, వెదురుకుప్పం మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో విజిలెన్స్ అధికారులు సోమవారం తనిఖీలు చేశారు.



వరసిద్ధుని సేవలో చీఫ్ విప్

కాణిపాకం(యాదమరి):కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామిని ప్రభుత్వ చీఫ్ విప్, శ్రీకాంత్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు.

	గరిష్టం	కనిష్టం
చిత్తూరు	37	25
తిరుపతి	38	27
తిరుమల	33	22
గూడూరు	39	28
నగరి	38	27

న్యూస్‌రీల్

రిజిస్ట్రేషన్లపై న్యాయమూర్తులకు అవగాహన



జూనియర్ జడ్జిలతో మాట్లాడుతున్న జిల్లా రిజిస్ట్రార్

చిత్తూరు కార్పొరేషన్: ఉమ్మడి జిల్లాలోని జూనియర్ సివిల్ జడ్జిలకు రిజిస్ట్రేషన్ సేవలపై అవగాహన కల్పించారు. సోమవారం జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, చిట్స్ యాక్ట్‌లను వారికి వివరించారు. జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్టాంప్ పేపర్స్, ఈ-స్టాంపింగ్, ఈసీ, సీసీ, కేవైసీ తదితరాలను క్షుణ్ణంగా తెలియజేశారు. అమ్మకపు, తాకట్టు, భాగ పరిష్కారం, బహుమతి రిజిస్ట్రేషన్ల విధానాలను వెల్లడించారు. అలాగే మ్యారేజ్ రిజిస్ట్రేషన్, డాక్యుమెంట్ల స్కానింగ్, ఫైల్స్ నమోదు ప్రక్రియను సబ్ రిజిస్ట్రార్లు రహంతుల్లా, వినోద్, సీనియర్ సహాయకుడు ప్రదీప్ వివరించారు. కార్యక్రమంలో జడ్జిలు ప్రవీణ్‌కుమార్, గాయత్రి, విష్ణువర్మ, కీర్తన, షేక్‌బాబాజన్, కృష్ణాప్రియ, ఉమర్ ఫారుక్ పాల్గొన్నారు.

19న పంచాయతీ ఎన్నికలు

చిత్తూరు కార్పొరేషన్: జిల్లాలో పంచాయతీల్లో ఖాళీగా ఉన్న సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు ఈనెల 19న ఎన్నికలు నిర్వహించనున్నట్లు డీపీఓ లక్ష్మి తెలిపారు. మొత్తం 3 పంచాయతీల సర్పంచ్, 46 వార్డు సభ్యుల పదవులకు ఎన్నికలు జరగనున్నట్లు వెల్లడించారు. 8న ఓటర్ల జాబితా ప్రదర్శన, 10న నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. 11న నామినేషన్ల పరిశీలన, 12న తిరస్కరణకు అవకాశం, 13న తిరస్కరణ పరిశీలన, 14న ఉపసంహరణ, అభ్యర్థుల జాబితా ప్రకటన ఉంటుందన్నారు. 19న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్ నిర్వహించి, అనంతరం ఓట్ల లెక్కించి ఫలితాలను ప్రకటించనున్నట్లు వివరించారు.

సమస్యల పరిష్కారానికే 'స్పందన'



వినతులు స్వీకరిస్తున్న జేసీ శ్రీనివాసులు



అర్జీదారుతో మాట్లాడుతున్న ఎస్పీ రిశాంత్‌రెడ్డి

చిత్తూరు కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కారానికే స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన స్పందనలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. స్పందనకు మొత్తం 229 అర్జీలు వచ్చినట్లు కలెక్టరేట్ అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ రాజశేఖర్, జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పోలీసు స్పందనకు 25 ఫిర్యాదులు

చిత్తూరు అర్బన్: నగరంలోని ఏఆర్ పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో ఎస్పీ రిషాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. స్పందనకు మొత్తం 25 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

కుప్పంలో రూ.142 కోట్లతో 'నాడు-నేడు'




మాట్లాడుతున్న నాగార్జున యాదవ్

కుప్పం : కుప్పం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను నాడు-నేడు కింద రెండు విడతల్లో రూ.142కోట్లతో అభివృద్ధి చేసినట్లు రాష్ట్ర విద్యా, మౌలికవసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాగార్జున యాదవ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు సొంత నియోజకవర్గంలోని పాఠశాలల్లో కనీసం మరుగుదొడ్లు కూడా నిర్మించలేకపోయారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాడు-నేడు కింద సర్కారు బడుల రూపురేఖలే మార్చేశారని వెల్లడించారు. కుప్పం మండలం వసనాడు పాఠశాలలో 600 మంది విద్యార్థులకు కేవలం 4 గదులు మాత్రమే గతంలో ఉండేవని, చెట్ల కింద పాఠాలు చదువుకోవాల్సి వచ్చేదని తెలిపారు. ఇప్పుడు రూ.1.36 కోట్లతో అదనపు గదులు నిర్మించినట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుధీర్, ఎంపీపీలు అశ్వని, వరలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



క్యాన్సర్ దశాబ్దాలుగా మానవాళిని వణికిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో మహమ్మారి చాపకింద నీరులా విస్తరిస్తోంది. జీవనశైలిలో మార్పుల కారణంగా బాధితుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. అపోహ.. అవగాహన లేమి కారణంగా ప్రాణాంతకంగా తయారవుతోంది. ఈ మేరకు తొలిదశలోనే వ్యాధిగ్రస్తులను గుర్తించి వైద్యసేవలందించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా క్యాన్సర్ ముందస్తు నిర్ధారణకు ఎన్‌సీడీ సర్వేకు శ్రీకారం చుట్టింది. వైద్యఆరోగ్యశాఖ ద్వారా క్షేత్రస్థాయిలో ముమ్మరంగా పరీక్షలు చేయిస్తోంది.



క్యాన్సర్.. అప్రమత్తతే ఆన్సర్!

- చాపకింద నీరులా విస్తరిస్తున్న మహమ్మారి
- ఏటా పెరుగుతున్న కేసులు
- రోగ నిర్ధారణకు పకడ్బందీగా ఎన్‌సీడీ సర్వే
- తొలిదశలో గుర్తిస్తే నయం చేయవచ్చంటున్న వైద్యులు

చిత్తూరు రూరల్ : క్యాన్సర్ బాధితులను గుర్తించేందుకు ప్రభుత్వం నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీ) సర్వేను ప్రారంభించింది. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా సర్వే శరవేగంగా జరుగుతోంది. ఎన్‌సీడీ సర్వే ద్వారా మూడు రకాల క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పెద్దసంఖ్యలో బాధితులను గుర్తించారు. సర్వే పూర్తయితే మరిన్ని కేసులు బయటపడవచ్చని వైద్యఆరోగ్యశాఖ అధికారులు వెల్లడిస్తున్నారు.

డీఎన్‌ఏలో మార్పులే కారణం

మనిషి శరీరం మొత్తం కణజాలాలతో నిండి ఉంటుంది. అయితే కణజాలం అనవసరంగా విపరీతంగా పెరిగిపోవడమే క్యాన్సర్. శరీరంలో సాధారణంగా కణాల విభజన నిత్యం జరుగుతూనే ఉంటుంది. కణాలు పుడుతూ, చనిపోతూ ఉంటాయి. డీఎన్‌ఏ మార్పుల వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది. ఈ కారణంగానే తల్లిదండ్రుల లక్షణాలు పిల్లలకు వస్తుంటాయి. ఈ క్రమంలోనే క్యాన్సర్ కూడా వారసత్వంగా వచ్చే అవకాశముంది. అలాగే పొగతాగడం, మద్యం సేవించడం, ఇతర ఆహారపు అలవాటుల, రేడియేషన్ తదితర కారణాలతో డీఎన్ఏలో మార్పులు వస్తుంటాయి. దీంతో కొన్ని కణాలు చనిపోకుండా శరీరంలో అలాగే ఉండిపోతాయి. శరీరానికి అవసరమైన కణాల కంటే ఎక్కువగా వృద్ధి చెందుతాయి. ఇలా పెరిగిన కణాలు ట్యూమర్ (కణితి)గా ఏర్పడడానే క్యాన్సర్‌గా పేర్కొంటారు.

వ్యాధి కట్టడికి చర్యలు

క్యాన్సర్ కట్టడికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. చాలా మంది వ్యాధి ఫైనల్ స్టేజ్ వచ్చే వరకు గుర్తించకపోవడంతోనే పరిస్థితి ప్రాణాల మీదకు వస్తోంది. ఈ క్రమంలో క్యాన్సర్‌పై గ్రామీణ స్థాయి నుంచే ప్రజలకు అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తోంది. అందులో భాగంగా వారంలో ఐదు రోజులపాటు ఆశ వర్కర్లు, ఏఎన్ఎం, కార్యకర్తల ఆధ్వర్యంలో ఎన్‌సీడీ సర్వేకి శ్రీకారం చుట్టింది. ఈ సర్వేలో స్క్రీనింగ్ పూర్తయ్యాక విండ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ద్వారా నిత్యం పరీక్షలు నిర్వహిస్తున్నారు. క్యాన్సర్ లక్షణాలున్న వారిని గుర్తించి పీహెచ్‌సీల స్థాయిలోనే నిర్ధారిస్తున్నారు. అనంతరం ఆరోగ్య శ్రీలో భాగంగా ఉచితంగా పరీక్షలు చేయిస్తున్నారు. అనంతరం పూర్తిస్థాయి చికిత్సకు ఆస్పత్రులకు పంపుతున్నారు.



ఉమ్మడి జిల్లా సమాచారం

మొత్తం జనాభా	స్క్రీనింగ్ పూర్తయినవారు
45లక్షలు	26,40,316 మంది
ఓరల్ క్యాన్సర్ బాధితులు	రొమ్ము క్యాన్సర్ సోకినవారు
1,134	347
గర్భాశయ క్యాన్సర్ రోగులు	
1,521	

పకడ్బందీగా సర్వే



క్యాన్సర్ నివారణే ధ్యేయంగా ప్రస్తుతం జిల్లాలో ఇంటింటా సర్వే చేపట్టాం. గత ఏడాది అక్టోబర్ నుంచి ఎన్‌సీడీ సర్వేలో భాగంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నాం. గ్రామీణ స్థాయి నుంచి ప్రజలకు క్యాన్సర్ లక్షణాలపై అవగాహన కల్పిస్తున్నాం. వ్యాధిని తొలిదశలో గుర్తిస్తే నయం చేయడం సులభతరమని వివరిస్తున్నాం.

– ప్రభావతీదేవి, డీఎంహెచ్‌ఓ, చిత్తూరు

క్యాన్సర్ రకాలు ఇవీ..



రొమ్ము కాన్సర్ : రొమ్ములో వాపు, నొప్పి, రొమ్ముపై గడ్డలు, చనుమొనల నుంచి అసాధారణ స్రావాలు, చంకలో గడ్డలు ఆధారంగా ఈ వ్యాధిని గుర్తిస్తారు.



ఊపిరితిత్తుల క్యాన్సర్ : ఈ క్యాన్సర్‌ను తొలి దశలో గుర్తించడం కష్టం. వ్యాధి శరీరంలోని ఇతర భాగాలకు పాకినప్పుడే నిర్ధారించగలరు. అయితే మాటలో అసాధారణ మార్పులు.. ఛాతీ నొప్పి, వేగంగా బరువు కోల్పోవడం, గురక, విపరీతమైన దగ్గు ఈ వ్యాధి లక్షణాలు.

బ్లడ్ క్యాన్సర్ :



రక్త కణాలు నియంత్రణ తప్పడం ద్వారా ఏర్పడుతుంది. రోగ నిరోధక శక్తి తగ్గిపోవడం, తరచూ జ్వరం, నోరు, చర్మం, ఊపిరితిత్తులు, గొంతు ఇన్ఫెక్షన్ తదితర లక్షణాలు ఉంటాయి. ముక్కు, చిగుళ్ల నుంచి రక్తస్రావమవుతుంది.



మూత్రాశయ క్యాన్సర్ : దీన్ని ప్రోస్టేట్ అంటే వీర్య గ్రంధి క్యాన్సర్ అని కూడా పిలుస్తారు. ఇది పురుషులకు తక్కువగా వస్తుంది. ఈ క్యాన్సర్ బాధితుల్లో మూత్ర విసర్జన కష్టంగా ఉంటుంది. మూత్రం, వీర్యంలో రక్తం పడుతుంది.



పెద్ద పేగు క్యాన్సర్ : కొలోన్, రెక్టమ్ క్యాన్సర్లను కలిపి కొలో రెక్టల్ క్యాన్సర్ అని పిలుస్తారు. మద్యం సేవించడం, పొగతాగడం, ఆహారపు అలవాట్ల వల్ల ఈ క్యాన్సర్ సోకుతుంది. పురుషుల్లోనే ఈ క్యాన్సర్ అధికం.

ముందస్తు జాగ్రత్తలు.. పరీక్షలు

- పుట్టిన వెంటనే శిశువును హెపటైటిస్- బి వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి.
- గర్భాశయ ముఖద్వారం (సర్వైకల్ క్యాన్సర్) రాకుండా అమ్మాయిలకు టీకాలు అందుబాటులో ఉన్నాయి.
- 35 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఏటా ఒకసారి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి. మహిళల్లో క్యాన్సర్ అరికట్టేందుకు ఇది చాలా అవసరం.
- కొలోరెక్టల్ క్యాన్సర్ (పెద్దపేగు) పురుషుల్లో ఎక్కువగా ఉంటుంది. 40 ఏళ్లు పైబడిన వారు తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి.
- రొమ్ము క్యాన్సర్ నిర్ధారణలో ప్రస్తుతం 3డీ మామోటెక్నాలజీ అందుబాటులో ఉంది. ఈ సాంకేతికత ద్వారా అత్యంత సూక్ష్మస్థాయిలో క్యాన్సర్ కణాలను గుర్తించవచ్చు.
- మేనరికాలు, జన్యుపరమైన కారణాలతో వచ్చే సమస్యలకు అత్యాధునిక జీఆర్ ఏసీ స్క్రీనింగ్ పరీక్షల ద్వారా గుర్తిస్తున్నారు.
- గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను గుర్తించేందుకు లిక్విడ్ బేస్డ్ పాప్‌స్మియర్ టెస్టులు అందుబాటులో ఉన్నాయి.
- ప్రోస్టేట్ క్యాన్సర్‌ను నిర్ధారించేందుకు పీఎస్ వంటి అత్యాధునిక టెక్నాలజీ వినియోగిస్తున్నారు.

నాలుగేళ్ల ప్రగతి.. మరెంతో సంతృప్తి

- టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

తిరుమల: టీటీడీ చైర్మన్‌గా నాలుగేళ్లలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం ఎంతో సంతృప్తినిచ్చిందని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. టీటీడీ ధర్మకర్తల మండలి చివరి సమావేశం సోమవారం తిరుమల అన్నమయ్య భవనంలో చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అధికారులు చైర్మన్ నాలుగేళ్ల పదవీ కాలంలో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాలకు సంబంధించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

నిర్ణయాలు..టీటీడీ ప్రగతికి సోపానాలు

- రూ.4 కోట్లతో అలిపిరి కాలిబాట మార్గంలోని మొదటి ఘాట్ రోడ్డులో మోకాలిమెట్టు నుంచి శ్రీలక్ష్మీ నరసింహస్వామివారి ఆలయం వరకు మిగిలి ఉన్న ప్రదేశంలో ఫుట్‌పాత్ షెల్టర్ల నిర్మాణం.
- రూ.2.20 కోట్లతో తిరుమలలోని ఔటర్ రింగ్ రోడ్డులో విద్యుత్ బస్సుల కోసం చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు.
- రూ.2.50 కోట్లతో పీఏసీ-1లో అభివృద్ధి పనులు.
- రూ.24 కోట్లతో ఘాట్ రోడ్లలో రక్షణ గోడల నిర్మాణం.
- రూ.4.50 కోట్లతో శ్రీవారి ప్రసాదాలు, అన్నప్రసాదం తయారీకి అత్యాధునిక యంత్ర పరికరాల కొనుగోలు.
- తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం వద్ద భక్తులు వేచి ఉండేందుకు రూ.23.50 కోట్లతో యాత్రికుల వసతి భవనం నిర్మాణం.



- శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రికి అవసరమైన నిపుణులైన వైద్య సిబ్బంది నియామకానికి అనుమతి. అదేవిధంగా రూ.75.86 కోట్లతో పరికరాల కొనుగోలు.
- తిరుపతిలోని శ్రీనివాసం కాంప్లెక్స్‌లో రూ. 3 కోట్లతో సబ్‌వే నిర్మాణం.
- రూ.3.10 కోట్లతో శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో పార్కింగ్ వసతి, మినీ కల్యాణకట్ట, ఫెసిలిటీ సెంటర్ తదితర అభివృద్ధి పనులు.
- రూ.9.85 కోట్ల శ్రీవాణి ట్రస్టు నిధులతో వకుళమాత ఆలయ ప్రాంగణంలో సౌకర్యాల ఏర్పాటు.
- తిరుపతిలోని శ్రీనివాస సేతుకు గాను చివరి విడతగా రూ.118.83 కోట్లు చెల్లించడానికి ఆమోదం.
- తిరుపతిలోని ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో అభివృద్ధి పనులకు రూ.5 కోట్లు.
- ఎస్వీ గోసంరక్షణశాలలో రూ.4.25 కోట్లతో సంప్రదాయ పద్ధతిలో నెయ్యి తయారీ ప్లాంటు.
- ఎస్వీ ఆయుర్వేద ఆస్పత్రిలో రూ.11.50 కోట్లతో అదనపు అంతస్తు నిర్మాణం, రూ.2.60 కోట్లతో గ్రౌండ్ ఫ్లోర్ అభివృద్ధి పనులు, రూ.3 కోట్లతో ఆయుర్వేద కళాశాల విద్యార్థినుల హాస్టల్ భవనంలో అదనంగా రెండు అంతస్తులు.
- రూ.2.20 కోట్లతో తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో నూతన టీబీసీడీ వార్డు నిర్మాణం.
- రూ.11 కోట్లతో ఎస్వీ సంగీత కళాశాల, ఎస్వీ నాదస్వర పాఠశాల బాలుర హాస్టల్ భవన నిర్మాణం.
- రూ.1.65 కోట్ల తో తిరుపతిలోని వేశాలమ్మ ఆలయ అభివృద్ధి, పెద్ద గంగమ్మ ఆలయ పునర్నిర్మాణం.
- రూ.1.25 కోట్లతో టీటీడీ భూములకు కంచె నిర్మాణం.
- టీటీడీ ఆస్థాన విద్వాంసులుగా గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్‌ను మరో మూడేళ్ల పాటు నియామకం.
- తెలుగు రాష్ట్రాల్లో 26 ఆలయాల అభివృది.

సమావేశంలో ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు భూమన కరుణాకరరెడ్డి, పోకల అశోక్‌కుమార్, బుర్రా మధుసూదన్‌యాదవ్, మూరంశెట్టి రాములు, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఈఓ ఏవీ ధర్మారెడ్డి పాల్గొన్నారు.

పకడ్బందీగా 'మిషన్ ఇంద్రధనస్సు'



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

చిత్తూరు రూరల్ : జిల్లాలో మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. సోమవారం నగరంలోని సత్యనారాయణపురం అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుతో కలిసి ఆయన మిషన్ ఇంద్రధనస్సును ప్రారంభించారు. పిల్లలకు చుక్కలతో పాటు టీకాలు వేయించారు. అనంతరం హెల్త్ సెంటర్‌లో అందుతున్న సేవలను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం టీకాలు వేయిస్తున్నట్లు వెల్లడించారు. పోలియో, రుబెల్లా తదితర వ్యాధుల బారిన పడకుండా టీకాలు కాపాడుతాయని వివరించారు. అయితే చాలా మంది టీకాలు వేయించడంతో నిర్లక్ష్యం వహిస్తున్నారని, అలాంటి వారి కోసమే మిషన్ ఇంద్రధనస్సును చేపట్టినట్లు తెలిపారు. డీఐఓ రవిరాజు మాట్లాడుతూ సోమవారం నుంచి ఈ నెల 12వ తేదీ వరకు మొదటి విడత, సెప్టెంబర్ 11 నుంచి 18 వరకు రెండో విడత, అక్టోబర్ 9 నుంచి 14వ తేదీ వరకు మూడో విడతగా వ్యాధి నిరోధక టీకాలు వేయనున్నట్లు వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా 1,730 టీకా కేంద్రాల ద్వారా పకడ్బందీగా వ్యాక్సినేషన్‌కు ప్రణాళిక రూపొందించామని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ అముద, కమిషనర్ అరుణ, టీబీ నివారణ అధికారి వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.

రేపు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

చిత్తూరు కలెక్టరేట్ : కలెక్టరేట్‌లోని డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించనున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మూర్తి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడతూ ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, గిరిజన ఉద్యోగ సంఘాల నేతలు హాజరుకావాలని కోరారు.

అందరివాడు అంబేడ్కర్

వెదురుకుప్పం : సమాజంలో అసమానతలను తొలగించి సమాన హక్కులు కల్పించి అందరివాడుగా కీర్తిగడించిన మహనీయుడు బీఆర్ అంబేడ్కర్ అని డిప్యూటీ సీఎం నారాయణస్వామి కొనియాడారు. సోమవారం మండలంలోని దేవళంపేటలో నిర్వహించిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యేలు ఆదిమూలం, ఎంఎస్ బాబు, ఆర్టీసీ వైస్ చైర్మన్ ఎంసీ విజయానందరెడ్డి, సర్పంచ్ చొక్కా గోవిందయ్యతో కలిసి ఆవిష్కరించారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి బాబాసాహెబ్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా పేదల స్థితిగతులను మార్చేందుకు అహర్నిశలు కృషి చేసినట్లు వెల్లడించారు. అంబేడ్కర్ చూపిన బాటలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పయనిస్తున్నారన్నారు. పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారని వివరించారు. విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. అయితే చంద్రబాబు మాత్రం అధికారం ముసుగులో రాజ్యాంగ హక్కులను పేదలకు దక్కకుండా హరించారని ఆరోపించారు. ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ అంబేడ్కర్ కల్పించిన హక్కుల ద్వారా అటెండర్ నుంచి ఐఏఎస్ వరకు, వార్డు మెంబర్ నుంచి ప్రధాన మంత్రి వరకు ఉద్యోగాలు, పదవులు అనుభవిస్తున్నారని వెల్లడించారు. ఎమ్మెల్యే ఎంఎస్ బాబు మాట్లాడుతూ దళితుల దేవుడు అంబేడ్కర్ అని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే ఎస్సీలకు గుర్తింపువచ్చిందని తెలిపారు.



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

చేనేత రంగం అభివృద్ధికి పెద్దపీట

చిత్తూరు అగ్రికల్చర్: చేనేత రంగం అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయని కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. సోమవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని జ్యోతిరావు పూలే భవనం వద్ద ఆప్కో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ చేనేత రంగం కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేస్తోందన్నారు. అనంతరం చేనేత కార్మికులు నిర్వహించిన ర్యాలీలో వారు పాల్గొన్నారు. డీఆర్‌డీఏ కార్యాలయంలో నిర్వహించిన చేనేత కార్మికుల సమావేశంలో జేసీ శ్రీనివాసులు పాల్గొన్నారు. స్వాతంత్య్ర సమరంలో చేనేత ఉద్యమం ప్రధాన పాత్ర పోషించిందని తెలిపారు. చేనేతలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు నేతన్న నేస్తం పథకాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. నేతన్నకు ఏటా రూ.24వేల చొప్పున అందిస్తున్నారని వెల్లడించారు. 50 ఏళ్లు నిండిన నేతన్నకు పింఛన్ మంజూరు చేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో 10 చేనేత సంఘాలు ఉన్నాయని హ్యాండ్‌లూమ్స్ ఏడీ వెంకట్రావు తెలిపారు. ఇటీవల పెనుమూరు మండలానికి చెందిన ఒక సంఘానికి రూ.1.16 కోట్లు యంత్రాల కోసం మంజూరు చేసినట్లు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 3,302 మంది చేనేత కార్మికులకు పింఛన్లు పంపిణీ చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల చేనేత సంఘాల అధ్యక్షుడు పంఢరీనాథ్, కార్యదర్శి షణ్ముఖవర్మ, డీసీసీబీ మాజీ డైరెక్టర్ బాలాజీ పాల్గొన్నారు.



చేనేత వస్త్ర ప్రదర్శనను తిలకిస్తున్న కలెక్టర్ షణ్మోహన్

రేపటి నుంచి 'నాభూమి-నాదేశం'

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా ఈ నెల 9 నుంచి 25 వరకు నా భూమి-నా దేశం కార్యక్రమం చేపట్టనున్నట్లు జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో పలు శాఖల అధికారులతో సమీక్షించారు. జేసీ మాట్లాడుతూ నా భూమి- నా దేశం, నేల తల్లికి నమస్కారం-వీరులకు వందనం కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. అన్ని పంచాయతీల్లో శిలాఫలకాలు నిర్మించేందుకు డ్వామా పీడీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయా స్థలాల ఎంపికను జెడ్పీ సీఈఓ పర్యవేక్షించాలని సూచించారు. అన్ని పనులను డీపీఓ సమన్వయం చేసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సివిల్ సమస్యల పరిష్కారానికి మండల, జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. జగనన్నకు చెబుదాంలో అందిన సివిల్ సమస్యలను ఈ కమిటీల ద్వారా పరిష్కరించాలని కోరారు. జిల్లాలోని 26 మండలాల్లో 3 సర్పంచ్, 46 వార్డు సభ్యుల ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైనట్లు వెల్లడించారు.



సమీక్షిస్తున్న జేసీ శ్రీనివాసులు

Roc. (IDT) 74/2010, Dt. 03.08.2023 Collector's Office, Tirupati.

PRESS NOTE

Yerramareddipalem Village, Renigunta Mandal in Tirupati District has been declared as an inam village as per the orders of the Hon'ble High Court in SA No. 432/1957 and attracts the provisions of AP (AA) Inams (Abolition and Conversion into Ryotwari) Act, 1956. Accordingly a Notification was issued and the same was published in District Gazette Dt. 19.07.1977 as required u/s 3 of the act and later another District Gazette No. 5, Dt.11.05.1984. The aggrieved parties have agitated the matter before the appropriate forums and the matter is now pending before the Hon'ble Supreme Court of India in SLP (C) No. 1091-1094/2022. The Hon'ble Court ordered to complete the preliminary enquiry and to submit Draft Notification on 11.01.2021 and further ordered on 16.09.2022 to publish the same in prominent news papers and objections may be filed within 15 days from the date of the publication.

Hence it is ordered for publication of the Form II decision (Draft) of the Inams Deputy Tahsildar, Chittoor Dt. 01.03.2022 calling objections if any, within 15 days from the date of publication to file before the authorized officer stationed at O/o the Revenue Divisional Office, Tirupati during office working hours.

తిరుపతి జిల్లా రేణిగుంట మండలము యర్రమ రెడ్డి పాళెం గ్రామం ను శ్రీయుత ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయ స్థానము వారి ఉత్తర్వులు యస్.ఎ. నెం. 432/1957 ను అనుసరించి ఇనాం గ్రామము గా పరిగణించబడి ఆం.ప్ర.(ఎ.ఎ) ఇనాం (రద్దు మరియు రైత్వారీ పట్టా గా మార్పు) చట్టము, 1956 వర్తింప చేయబడినది. తదనుగుణముగా సెక్షన్ 3 ను అనుసరించి ఇనాం గ్రామము సంబంధి భూముల వివరములను తేది 19.07.1977 జిల్లా గెజిట్ నందు ప్రకటించబడి తదుపరి గెజిట్ నెం.5. తేది 11.05.1984 నందు ప్రకటించబడినది. ఇందు పై వివిధ కోర్టుల యందు విచారణ జరిగిన తదుపరి ప్రస్తుతము భారత సర్వోన్నత న్యాయస్థానము నందు యస్.యల్.పి. (సి) నెం. 1091-1094/2022 కేసు జరుగుచున్నది. ఇందులో భాగంగా తేది 11.01.2021 మరియు తేది 16.09.2022 ల యందు శ్రీయుత భారత సర్వోన్నత న్యాయస్థానము వారు చిత్తూరు ఇనామ్స్ డిప్యూటీ తహశీల్దారు వారి నిర్ణయం ముసాయిదా ఫారం-II ను ప్రముఖ దిన పత్రిక యందు ప్రకటించి , ప్రకటించిన 15 రోజుల లోపల అభ్యంతరములు స్వీకరించి నివేదిక పంపవలసినదిగా ఆదేశించి వున్నారు.

కనుక చిత్తూరు ఇనామ్స్ డిప్యూటీ తహశీల్దారు వారి నిర్ణయం ముసాయిదా ఫారం-II తేది 01.03.2022 ను ఇందు వెంట ప్రచురించడమైనది. ఇందు పై ఏమేని అభ్యంతరములు వున్న యెడల, ప్రకటన వెలువడిన 15 రోజుల లోపల అధీకృత అధికారి, రెవిన్యూ డివిజన్ అధికారి వారి కార్యాలయము, తిరుపతి నందు కార్యాలయము పనివేళల యందు దాఖలు చేయుటకు అవకాశము కల్పించడమైనదని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

Sd/- K.Venkataramana Reddy
District Collector
Tirupati.

Collector's Office
Tirupati, Dt.03.08.2023.

ANNEXURE

SLP (C) No: 1094/2021

Draft Notification u/s 3 (3)

Yerramareddi Pallem Village, Renigunta Mandal, Chittoor District

Title deed No.	Sy.No.	Classification	Extent
T.D.No. 2247	516	Dry	55.40
	517	Dry	4.27
	518	Dry	0.82
	519	Wet	0.60
	520	Wet	0.73
	521-2	Dry'	1.42
	523	Dry	4.02
	524	Dry	3.68
	525-1	Wet	2.08
	525-2	Dry	1.48
	526-1	Wet	1.85
	526-2	Wet	0.03
	526-3	Wet	0.01
	526-4	Wet	0.04
	526-5	Wet	0.10
	526-6	Wet	0.11
	526-7	Wet	0.09
	526-8	Wet	0.10
	526-9	Wet	0.06
	526-10	Wet	0.06
	526-11	Wet	0.10
	526-12	Wet	0.20
	526-13	Wet	0.12
	526-14	Wet	0.17
	526-15	Wet	0.19
	527	Wet	2.67
	528-1	Wet	0.07
	528-2	Wet	0.05
	528-3	Wet	0.10
	528-4	Wet	0.07
	528-5	Wet	0.05
	528-6	Wet	0.07
	528-7	Wet	0.04
	528-8	Wet	0.02
	528-9	Wet	0.09
	528-10	Wet	0.13
	528-11	Wet	0.02
	528-12	Wet	0.02
	528-13	Wet	0.08
	528-14	Wet	0.05
	528-15	Wet	0.05
	528-16	Wet	0.02
	528-17	Wet	0.13
	528-18	Wet	0.05
	528-19	Wet	0.06
	528-20	Wet	0.32
	528-21	Wet	0.08
	528-22	Wet	0.05
	528-23	Wet	0.08
	528-24	Wet	0.04
	528-25	Wet	0.10
	528-26	Wet	0.03
	528-27	Wet	0.03
	528-28	Wet	0.04
	528-29	Wet	0.14
	528-30	Wet	0.18
	528-31	Wet	0.20
	528-32	Wet	0.23
	529-1	Wet	0.33
	529-2	Wet	0.39
	529-3	Wet	0.35
	529-4	Wet	0.21
	529-5	Wet	0.05
	529-6	Wet	0.04
	529-7	Wet	0.06
	529-8	Wet	0.04
	529-9	Wet	0.07
	529-10	Wet	0.09
	529-11	Wet	0.03
	529-12	Wet	0.07
	529-13	Wet	0.05
	529-14	Wet	0.05
	529-15	Wet	0.10
	529-16	Wet	0.05
	529-17	Wet	0.08
	529-18	Wet	0.07
	529-19	Wet	0.02
	529-20	Wet	0.02
	529-21	Wet	0.05
	529-22	Wet	0.10
	529-23	Wet	0.16
	529-24	Wet	0.10
	529-25	Wet	0.05
	529-26	Wet	0.10
	529-27	Wet	0.07
	529-28	Wet	0.08
	529-29	Wet	0.10
	529-30	Wet	0.10
	529-31	Wet	0.18
	529-33	Wet	0.14
	530-2	Wet	0.10
	530-3	Wet	0.04
	530-4	Wet	0.04
	530-5	Wet	0.05
	530-6	Wet	0.05
	530-7	Wet	0.09
	530-8	Wet	0.10
	530-9	Wet	0.05
	530-10	Wet	0.05
	530-11	Wet	0.18
	530-12	Wet	0.07
	530-13	Wet	0.06
	530-15	Wet	0.08
	531-1	Wet	0.10
	531-2	Wet	0.03
	531-3	Wet	0.07
	531-4	Wet	0.02
	531-5	Wet	0.05
	531-6	Wet	0.05
	531-7	Wet	0.09
	531-8	Wet	0.09
	531-9	Wet	0.05
	531-10	Wet	0.18
	531-11	Wet	0.04
	531-12	Wet	0.01
	531-13	Wet	0.05
	531-14	Wet	0.04
	531-15	Wet	0.06
	531-16	Wet	0.07
	531-17	Wet	0.07
	531-18	Wet	0.15
	531-19	Wet	0.15
	531-20	Wet	0.21
	531-21	Wet	0.07
	531-22	Wet	0.21
	531-23	Wet	0.05
	531-24	Wet	0.05
	531-25	Wet	0.53
	531-26	Wet	0.05
	531-27	Wet	0.08
	531-28	Wet	0.05
	532-1	Wet	0.10
	532-2	Wet	0.54
	533-1	Wet	0.73
	533-2	Wet	1.48
	533-3	Wet	0.38
	533-4	Wet	0.36
	533-5	Wet	0.39
	533-6	Wet	0.17
	533-7	Wet	0.09
	533-8	Wet	0.09
	534-2	Dry	2.02
	534-5	Wet	0.57
	534/6	Wet	0.22
	539	Dry	22.77
	540-2	Wet	0.79
	540-3	Wet	0.09
	540-4	Wet	0.09
	540-5	Wet	0.08
	540-6	Wet	0.27
	540-7	Wet	0.40
	540-8	Wet	0.31
	540-9	Wet	0.27
	540-10	Wet	0.07
	540-11	Wet	0.05
	540-12	Wet	0.10
	540-13	Wet	0.04
	540-14	Wet	0.05
	540-15	Wet	0.08
	540-16	Wet	0.04
	540-17	Wet	0.25
	540-18	Wet	0.09
	540-19	Wet	0.10
	540-20	Wet	0.96
	540-21	Wet	0.05
	540-22	Wet	0.09
	540-23	Wet	0.15
	540-24	Wet	0.10
	540-25	Wet	0.07
	540-26	Wet	0.10
	540-27	Wet	0.37
	541-2	Wet	0.07
	541-3	Wet	0.07
	541-4	Wet	0.10
	541-5	Wet	0.25
	541-6	Wet	0.06
	541-7	Wet	0.22
	541-8	Wet	0.79
	541-9	Wet	0.03
	541-10	Wet	0.04
	541-11	Wet	0.05
	541-12	Wet	0.05
	541-13	Wet	0.05
	541-14	Wet	0.05
	541-15	Wet	0.22
	541-16	Wet	0.11
	541-17	Wet	0.08
	541-18	Wet	0.21
	541-19	Wet	0.30
	541-20	Wet	0.11
	541-21	Wet	0.27
	543-1	Wet	0.09
	543-2	Wet	0.09
	543-3	Wet	0.21
	543-4	Wet	0.07
	543-5	Wet	0.08
	543-6	Wet	0.07
	543-8	Wet	0.08
	543-9	Wet	0.12
	543-10	Wet	0.16
	544-1	Wet	0.11
	544-2	Wet	0.11
	544-3	Wet	0.09
	544-4	Wet	0.12
	544-5	Wet	0.05
	544-6	Wet	0.04
	544-7	Wet	0.04
	544-8	Wet	0.08
	544-9	Wet	0.03
	544-10	Wet	0.06
	544-11	Wet	0.05
	544-12	Wet	0.07
	544-13	Wet	0.15
	544-14	Wet	0.16
	544-15	Wet	0.07
	544-16	Wet	0.10
	544-17	Wet	0.06
	544-18	Wet	0.03
	544-19	Wet	0.02
	544-20	Wet	0.09
	544-21	Wet	0.02
	544-22	Wet	0.04
	544-23	Wet	0.14
	544-24	Wet	0.12
	544-25	Wet	0.18
	545-1	Wet	0.06
	545-2	Wet	0.05
	545-3	Wet	0.04
	545-4	Wet	0.03
	545-5	Wet	0.01
	545-6	Wet	0.03
	545-7	Wet	0.03
	545-8	Wet	0.15
	545-9	Wet	0.04
	545-10	Wet	0.03
	545-11	Wet	0.03
	545-12	Wet	0.01
	545-13	Wet	0.07
	545-14	Wet	0.10
	545-15	Wet	0.37
	545-16	Wet	0.47
	545-17	Wet	0.17
	545-18	Wet	0.17
	545-19	Wet	0.40
	545-20	Wet	0.17
	545-21	Wet	0.06
	546-1	Wet	0.15
	546-2	Wet	0.12
	546-3	Wet	0.12
	546-4	Wet	0.12
	546-5	Wet	0.12
	546-6	Wet	0.08
	546-7	Wet	0.08
	546-8	Wet	0.05
	546-9	Wet	0.08
	546-10	Wet	0.08
	546-11	Wet	0.17
	546-12	Wet	0.21
	546-13	Wet	0.13
	546-14	Wet	0.42
	546-15	Wet	0.09
	546-16	Wet	0.09
	546-17	Wet	0.08
	546-18	Wet	0.09
	546-19	Wet	0.05
	546-20	Wet	0.07
	546-21	Wet	0.12
	546-22	Wet	0.17
	546-23	Wet	0.17
	546-24	Wet	0.12
	547-1	Wet	0.26
	547-5	Wet	0.05
	547-6	Wet	0.04
	547-7	Wet	0.12
	547-8	Wet	0.10
	547-9	Wet	0.12
	547-10	Wet	0.05
	547-15	Wet	0.26
	547-16	Wet	0.26
	547-17	Wet	0.15
	548-1	Wet	0.22
	548-2	Wet	0.05
	548-3	Wet	0.06
	548-4	Wet	0.07
	548-5	Wet	0.07
	548-6	Wet	0.13
	548-7	Wet	0.11
	548-8	Wet	0.05
	548-9	Wet	0.05
	548-10	Wet	0.09
	548-11	Wet	0.08
	548-12	Wet	0.08
	548-14	Wet	0.08
	548-15	Wet	0.07
	548-16	Wet	0.11
	548-17	Wet	0.08
	548-18	Wet	0.15
	548-19	Wet	0.12
	548-20	Wet	0.22
	548-21	Wet	0.16
	548-22	Wet	0.16
	548-23	Wet	0.07
	548-24	Wet	0.07
	548-25	Wet	0.17
	548-26	Wet	0.07
	548-27	Wet	0.16
	548-28	Wet	0.04
	548-29	Wet	0.03
	548-30	Wet	0.03
	548-31	Wet	0.03
	548-32	Wet	0.08
	548-33	Wet	0.30
	548-34	Wet	0.09
	548-35	Wet	0.08
	549-1	Wet	0.07
	549-2	Wet	0.08
	549-3	Wet	0.10
	549-4	Wet	0.09
	549-5	Wet	0.82
	549-6	Wet	0.18
	549-7	Wet	0.23
	549-8	Wet	0.04
	549-9	Wet	0.05
	549-10	Wet	0.05
	549-11	Wet	0.13
	549-12	Wet	0.09
	549-13	Wet	0.10
	549-14	Wet	0.13
	549-15	Wet	0.04
	549-16	Wet	0.05
	549-17	Wet	0.97
	549-18	Wet	0.07
	549-19	Wet	0.08
	558-1	Wet	7.51
	558-2	Wet	2.82
	558-3	Wet	1.23
	562-1	Wet	0.20
	562-2	Wet	0.11
	562-3	Wet	0.08
	562-4	Wet	0.17
	562-5	Wet	0.48
	562-6	Wet	2.00
	563	Dry	9.12
	565	Dry	0.67
		TOTAL:	**186.12**
INSTITUTIONAL LANDS			
TD No.2246	543-7	Wet	0.07
	530-14	Wet	0.12
		TOTAL:	**0.19**
TD No. 2245	547-2	Wet	0.16
	547-3	Wet	0.07
	547-4	Wet	0.12
	547-11	Wet	0.13
	547-12	Wet	0.11
	547-13	Wet	0.08
	547-14	Wet	0.08
	547-18	Wet	0.84
	548-13	Wet	0.13
	548-36	Wet	0.30
		TOTAL:	**1.27**
SECTION - II(A) Govt. Poramboke Lands			
	521-1	APIIC	15.40
	522	APIIC	20.59
	525-3	Burial ground	0.57
	529-32	Kalva	0.06
	529-34	Kalva	0.17
	530-1	Kalva	0.21
	532	Kalva	0.64
	534-1	AW Dry	0.82
	534-3	AW Dry	1.83
	534-4	AW Dry	0.52
	535	Tank	30.62
	536	AW Dry (Tank)	1.41
	537-1	Tank	4.99
	537-2	Tank	3.48
	538	Tank	3.58
	540-1	Cart Track	0.43
	541-1	Carl Track	0.12
	542	Village site	5.76
	550	Vaagu	1.65
	551	Vaagu	1.53
	552	Vaagu	2.89
	553	Vaagu	3.76
	554	AW Dry	9.96
	555-1	AW Dry	2.49
	555-2	AW Dry	3.39
	555-3	AW Dry	1.95
	555-4	UAW	0.25
	556-1	AW Dry	1.85
	556-2	AW Dry	1.38
	556-3	Cart Track	0.79
	556-4	AW Dry	3.56
	556-5	AW Dry	2.85
	556-6	AW Drv	1.48
	556-7	AW Dry -temple	0.10
	557	Vaagu	2.52
	559	Vaagu	1.11
	560-2	AWDry	3.53
	560-3	AWDry	3.56
	560-1	Vaagu	1.09
	561	Vaagu	2.44
	564	Kalava	1.56
		TOTAL::	**130.98**

1. Lands under Inam Category :186.12
2. Lands held by Institutions : 1.46
3. Lands under 2A. Communal lands :130.98

Grand total :318.56

Sd/-
Inams Deputy Tahsildar
Collectors' Office, Chittoor.

కాలువలోకి దూసుకెళ్లిన స్కూల్ వ్యాన్

- విద్యార్థులకు తప్పిన ప్రమాదం

బంగారుపాళెం : మండలంలోని డేగలబండ వద్ద సోమవారం ఓ ప్రైవేట్ స్కూల్‌కు చెందిన వ్యాన్ అదుపు తప్పి రోడ్డు పక్కన కాలువలోకి దూసుకెళ్లింది. బంగారుపాళెంలోని ప్రైవేట్ స్కూల్‌కు చెందిన వ్యాన్ బోడ బండ్ల పంచాయతీ డేగలబండ గ్రామం నుంచి ఏడుగురు విద్యార్థులను తీసుకుని వస్తుండగా బ్రేక్ ఫెయిల్ కావడంతో ప్రమాదం జరిగింది. దీనిపై సమాచారం అందుకున్న పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు. వాహనంలోని విద్యార్థులు చిన్నపాటి గాయాలతో బయటపడడంతో ఊపిరిపీల్చుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఘటనాస్థలంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు (ఇన్‌సెట్) కాలువలోకి వెళ్లిన వ్యాన్